క్లుప్తంగా

విరాళం అందజేత



ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేటలో నూతనంగా రామాలయం, శివాలయాలను నిర్మిస్తున్నారు. కాగా అదే గ్రామానికి చెందిన కత్తాల సుగుణమ్మ–వెంకటయ్యలు నంది విగ్రహం కోసం రూ.32వేలు, వల్లె కల్పన–నర్సయ్యలు విగ్రహాల కోసం రూ.15వేలు, బలుగూరి సుజాత–రవీందర్‌రావు ధ్వజస్తంభ నిర్మాణానికి రూ.50వేల విరాళాలను ఆలయ కమిటీ బాధ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, మోహన్‌రావు, సంపత్‌రావు, వసంతరావు, విద్యాసాగర్‌రావు, సంపత్‌రావు, కత్తాల సంపత్‌రావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేటలో నేతాజీ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇల్లందుల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కీసరి రంజిత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జంగిలి రమేష్‌యాదవ్, సహాయ కార్యదర్శిగా బొల్లెబోయిన రాజు, కోశాధికారిగా బాషబోయిన ఐలయ్య, సభ్యులుగా గాలి కుమారస్వామి, బెల్లి యాకస్వామి, అన్న అశోక్, పోలె రాజు, ఇంతల సోమయ్యలు ఎన్నికయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక

పర్వతగిరి : మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన దూడల మల్లికార్జునస్వామి యాదవ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా బీరెల్లి సంతోష్, కార్యదర్శిగా బండెల మహేందర్, సభ్యులుగా ఈద బుచ్చం, సంగిరెడ్డి సాయిలు, చంద్రయ్య, బీరెల్లి శ్రీను, బండెల రాములు ఎన్నికయ్యారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా అన్నాదేవి

రాయపర్తి : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా మండలంలోని కొలన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మర్రి అన్నాదేవిని ఎన్నిక చేసినట్లు ఆమె తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు.

అంబేడ్కర్ విగ్రహ కమిటీ..



నెక్కొండ : అంబేడ్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి అన్నారు. మండలంలోని రెడ్లవాడ గ్రామంలో ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. విగ్రహ ప్రతిష్ట కమిటీ అధ్యక్షుడిగా చెడిపాక సంపత్, ఉపాధ్యక్షులుగా జిల్లా ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చెడిపాక భాస్కర్, సహాయ కార్యదర్శిగా జిల్లా రాజు, కోశాధికారిగా జిల్లా బిక్షపతి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట : భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్(బీజేఎస్ఎఫ్) క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తడిగొప్పుల మల్లేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు.

'భీం భూమికి జై' సినిమా పోస్టర్..

నర్సంపేటకు చెందిన దర్శకుడు కంజర్ల సందీప్ మొదటి చిత్రం నూతన నటీ, నటులతో జాహ్నవి మూవీ మేకర్స్ నిర్మాణంపై 'భీం భూమికి జై' సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ మేరకు సినిమా పోస్టర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు.

రజక వృత్తిదారుల సమాఖ్య క్యాలెండర్..

సంగెం : రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరెల్లి ప్రభాకర్, నాయకులు రావుల సూరయ్య, మాసపత్రి రాజేందర్, కోదాటి సాంబయ్య, పాశం రాజు, జున్న సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న గీతకార్మికుడి మృతి


సుభాష్ (ఫైల్)

నెక్కొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కోటగిరి సుభాష్(55)వరంగల్‌లోని ఎంజీఎంలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వృత్తిలో భాగంగా డిసెంబర్ 15న కల్లు గీసేందుకు వెళ్లిన సుభాష్ ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా మృతదేహాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యుడు అనంతుల రమేష్ సందర్శించి, మాట్లాడారు. మృతుడికి భార్య కోమల, కుమారులు ఉన్నారు. దొనికెన సారంగపాణి, సమ్మెట విజయ్‌కుమార్, గుంటుక సోమయ్య, రాజ్‌కుమార్, వీరన్న, రాము ఉన్నారు.

మమ్మేలు మల్లన్నా..


రాయపర్తి: పెర్కవేడులో పట్నం వేస్తున్న భక్తులు


రాయపర్తి: ఎడ్లబండ్లతో క్యూలో వస్తున్న రైతులు


పర్వతగిరి: దూడల మల్లికార్జునస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

రాయపర్తి : మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు భక్తజనం పోటెత్తారు. మండలంలోని పెర్కవేడులో ప్రతీ ఏటా సంక్రాంతి పండగను పురస్కరించుకొని కనుమరోజు నిర్వహించే మల్లికార్జున స్వామి జాతర సోమవారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏటా పంటలు సమృద్ధిగా పండి ప్రజలు, రైతులు ఎడ్లబండ్లను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఎడ్లబండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయం ఎదుట ఉన్న మర్రిచెట్టుకింద పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. మమ్మేలు మల్లన్నా అంటూ పూనకాలు వేశారు.

వైభవంగా దూడల మల్లికార్జునస్వామి జాతర

పర్వతగిరి : మండలంలోని గోపనపల్లి దూడల మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం సంక్రాంతి సందర్భంగా దూడల మల్లికార్జునస్వామి జాతర వైభవంగా నిర్వహించారు. గొల్ల, కురుమల ఆరాధ్యదైవమైన దూడల మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు మండలంలోని వివిధ గ్రామాలతో, పాటు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మల్లన్నకు పట్నాలు, బోనాలు, డప్పు వాయిద్యాలతో బండారిని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆలయ చైర్మన్ బెల్లం బాలరాజు, పూజారులతో పాటు భక్తులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మల్లికార్జునస్వామికి వస్త్రాలను సమర్పించారు. వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్‌తో కలిసి మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పట్నం


సంగెం: పర్వతాల మల్లికార్జునస్వామి


మల్లికార్జునస్వామి ఆలయంలో వేసిన పట్నం

సంగెం : మండలంలోని గవిచర్ల, ఆశాలపల్లి శివారులో గల శ్రీపర్వతాల మల్లికార్జున స్వామి దేవాలయంలో సంక్రాంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒగ్గు పూజారులు స్వామివారికి బోనం చెల్లించి చిన్న పట్నం వేశారు. సర్పంచ్ బొల్లబోయిన కిశోర్, ఆలయ చైర్మన్ సమ్మయ్య భక్తులు పాల్గొన్నారు.


డోలు వాయిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్


రాయపర్తి: పెర్కవేడులో..


సంగెం: ఆశాలపల్లిలో..

వైభవంగా చెన్నకేశవస్వామి జాతర


మొక్కులు చెల్లించేందుకు బారులుదీరిన భక్తులు


ఎమ్మెల్యే పెద్దికి ఆశీర్వాదం ఇస్తున్న పూజారి

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గుట్టపై వెలిసిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర వైభవోపేతంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనచార్యులు, రమణాచార్యులు ప్రత్యేక అభిషేకాలతో పూజలు నిర్వహించారు. అనంతరం గుడి ఎదుట ఉన్న గద్దె వద్ద భక్తులు ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గంలోని నెక్కొండ, గూడూరు, ఖానాపురం, దుగ్గొండి, నల్లబెల్లి, పర్వతగిరి, సంగెం, కేసముద్రంతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ప్రభబండ్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో తరలి వచ్చారు. జాతరలో వెలిసిన దుకాణాల వల్ల భక్తుల సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నెక్కొండ సీఐ హథీరాం, ఎస్సై సీమఫర్వీన్, చెన్నారావుపేట ఎస్సై మహేందర్ భారీ బందోబస్తు నిర్వహించారు. సర్పంచ్ మాదారపు భాస్కర్, ఎంపీటీసీ పరకాల లక్ష్మిరాజన్న, ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్, గ్రామనాయకులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పెద్ది..

జాతరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు తరలి వచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను సుఖసంతోషాలతో భగవంతుడు చూడాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

యువత అడుగులు బీజేపీ వైపు

మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి


రేవూరి సమక్షంలో బీజేపీలో చేరిన కార్యకర్తలు

దుగ్గొండి : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంపై విశ్వాసంతో యువత బీజేపీ వైపునకు అడుగులు వేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు రంగు సంజయ్‌కుమార్, అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడు కనుకుల రాజు, ప్రగతి యూత్ అధ్యక్షుడు మాతంగి అఖిల్ ఆధ్వర్యంలో 60 మంది యువకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన 20 మంది కార్యకర్తలు సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. చుక్క రమేష్, నల్లబెల్లి సుదర్శన్, సతీష్, మలహర్‌రావు, పవన్, కర్ణాకర్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నర్సంపేట: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు


సంగెం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నర్సంపేట : పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో 2008–11సంవత్సరంలో డిగ్రీ పూర్వ చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు శేఖర్, శ్రీధర్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

సంగెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2007–09 ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థులంతా కలిసి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ అధ్యాపకులు ఉపేందర్, సోమనర్సయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోనాల రమేష్, బైకాని భవాని, పులి రాజశేఖర్, కాల్వ అశోక్, హరీష్, రమేష్‌బాబు, లక్ష్మణ్, రాజ్‌కుమార్, నాగరాజు, కళ్యాణి, స్రవంతి, రమ్యశ్రీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కమిటీలు కీలకం

నర్సంపేట : పార్టీ పటిష్టంగా ఉండాలంటే కమిటీల పాత్ర కీలకమైందని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతిలు అన్నారు. ఈ మేరకు పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన సోమవారం 1, 2,13, 14డివిజన్లలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కమిటీలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో ప్రజలు విసుగు చెందారని, దీనిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుర్తించి ప్రజల మధ్యలో ఉంటూ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కమిటీలలో ఉన్న వ్యక్తులు ఇంటి పని కన్నా ఎక్కువ పార్టీకి పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ కమిటీల పనితీరు ఆదర్శంగా ఉండి దొంతి మాధవరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని పేర్కొన్నారు. వార్డు కమిటీల అనంతరం పట్టణ కమిటీ ఏర్పాటు చేసి అందరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి


గుడిసెవాసులతో మాట్లాడుతున్న రవి

గీసుకొండ : ఇళ్లు లేని నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే వారికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చి గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేక రవి డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ నగరం గొర్రెకుంట శివారులో సీపీఐ ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెల ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. బుస్స రవీందర్, షేక్ బాష్‌మియా, నాయకులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు ప్రజాసంఘాల మద్దతు

గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ గొర్రెకుంట శివారు ప్రభుత్వ భూమిలో ఆర్‌పీఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలకు పలు ప్రజా సంఘాల నాయకులు సోమవారం మద్దతు తెలిపారు. గుడిసెల వద్దకు వెళ్లి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నమిండ్ల చిన్నస్వామి, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి సుంచు రాజేందర్, హన్మకొండ జిల్లా కార్యదర్శి మాదాసి సురేశ్ పాల్గొన్నారు. కాగా ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య, హరినారాయణ పలువురు నాయకులు గుడిసెవాసుల సమస్యలను వారికి వివరించారు

కంఠమహేశ్వరుడికి ప్రత్యేక పూజలు


బోనంతో ఆలయానికి వెళ్తున్న గౌడ కులస్తులు

వర్ధన్నపేట : వర్ధన్నపేటలోని తూర్పువాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీసూరమాంబ దేవి సమేత శ్రీకంఠమహేశ్వరుడికి(కాటమయ్య)కు గౌడ కులస్తులు వీర బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కుల పెద్ద సమ్మెట శ్రీనివాస్, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, సమ్మెట సుధీర్, తోటకూరి ప్రసాద్, తాళ్లపెల్లి వెంకన్న, మెరుగు హరీష్, కర్ణాటకపు రామస్వామి, సూదగాని లక్ష్మణ్, దుబ్బాక రవి, దుబ్బాక రాజు, గట్టు యాకాంబరం, న్యాలం ఎల్లగౌడ్, ముంజ సదానందం, కర్ణాటక శ్రీను, మెరుగు రాజయ్య పాల్గొన్నారు.

కాలభైరవుడి దర్శనం..

పర్వతగిరి : మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి పురాతన మహాగణపతి, కాళభైరవ విగ్రహాలను ఆదివారం ఆర్‌డీఎఫ్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు, ఉపసర్పంచ్ జనార్దన్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు మేరుగు వెంకన్న, రంగు కుమార్‌లు పాల్గొన్నారు.

తలకొరివి పెట్టిన కూతురు



చెన్నారావుపేట : పున్నమా.. నరకం నుంచి పుత్రుడు కాపాడుతాడనేది.. పాతనాటి నానుడి. కానీ పుత్రుడు లేని లోటుని కన్నకూతురు జన్మనిచ్చిన తండ్రి రుణం తీర్చుకుంది. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొత్తపెల్లి సాంబయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. అతడికి కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు జ్యోష్ణ తలకొరివి పెట్టింది. సాంబయ్య కొంతకాలం బస్ కండక్టర్, ప్రైవేట్ టీచర్‌గా పనిచేసి కుటుంబాన్ని పోషించాడు. కరోనా సమయంలో ఆర్థిక స్తోమత సరిగా లేకపోవడంతో సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. అనంతరం ఇతర సమస్యలతో మానసికంగా కృంగిపోయి అనారోగ్యం పాలయ్యాడు. హాస్పిటల్‌కి వెళ్లే పరిస్థితి లేక శనివారం సాయంత్రం మృతి చెందాడు.. కనీసం దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేక పోవడంతో గ్రామస్తులు, బంధువులు డబ్బులు జమచేసి అంత్యక్రియలను నిర్వహించారు. ఇంటికి పెద్దదిక్కు మరణించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడి కుటుంబాన్ని దయార్థ హృదయాలు, దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు, పలువురు కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

గోదారంగనాథస్వామి కల్యాణ వేడుకలు

నర్సంపేట : పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదారంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్‌రెడ్డి, అర్చకులు ముడుంబై మాధవాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

విజయవంతం చేయాలి

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామంలోని శ్రీరామ విత్తన సహకార సంఘం ఆవరణలో అర్శనపల్లి రాజేశ్వరరావు సంతాప సభను ఈనెల 19న నిర్వహించడం జరుగుతుందని సంఘం అధ్యక్షుడు అర్శనపల్లి మాధవరావు, పాలకవర్గ సభ్యుడు గోపు జయపాల్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి సహకారవాదులు, అభిమానులు, వ్యాపార వర్గాలు, మహిళ, పురుష సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఖమ్మం సభను..

రాయపర్తి : ఖమ్మం జిల్లాలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏరియా కన్వీనర్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కాట్రపల్లిలో మండల ఇన్‌చార్జ్‌లు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, నల్లా నాగిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్‌లతో కలిసి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

మాయావతి జన్మదిన వేడుకలు

నర్సంపేట : బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అంబేడ్కర్ సెంటర్‌లో నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, నియోజకవర్గ కోశాధికారి ఒంటరి రాములు, మహిళా నాయకురాలు తేజస్వినిలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జన్మదిన కేక్ కట్ చేశారు.

కీర్తి పురస్కారం అవార్డు

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు గాదెపాక బాబుకు ఆదివారం హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో కీర్తి పురస్కార్ అవార్డును అందజేశారు. బాబుకు 2023సంవత్సరానికి గాను కీర్తి పురస్కార్ అవార్డుకు ఎంపిక చేయగా వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు.

శ్రీకాంత్‌వర్ధనకు యువజన పురస్కారం

వర్ధన్నపేట : మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి శ్రీకాంత్‌కు జాతీయ యువజన పురస్కారం ఎంపికయ్యాడు. ఈ నెల 12 నుంచి 16 వరకు కర్ణాటక రాష్ట్రం హుబ్లీ జిల్లాలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో భారత యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాత్, ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై చేతు మీదుగా ఈ పురస్కారాన్ని శ్రీకాంత్ అందుకున్నారు.

ఆర్థికసాయం

సంగెం : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి స్నేహమిత్ర సంఘం సభ్యులు భరోసాగా నిలిచారు. ఇటీవల అంగోత్ వాగ్య మృతి చెందగా అతని కుమారుడు గణేష్‌కు రూ.5వేల ఆర్థిక సాయం ఆదివారం అందించారు.

పరామర్శ

ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన యాకుబ్‌పాషా, బీరం సావిత్రమ్మ మృతి చెందగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. వారి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ప్రకాశ్‌రావు,వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సోమయ్య, శ్రీనివాస్,రమేష్, బోడ బాలరాజు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు


చెన్నారావుపేట: గంగిరెద్దుకు పూజలు..


దుగ్గొండి: ముగ్గులు వేస్తున్న మహిళలు


తిమ్మాపూర్‌లో ముగ్గులు వేస్తున్న చిన్నారులు


సంగెంలో..

పర్వతగిరి : మండలంలోని కల్లెడలో సహృదయ సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమలపంతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గులు

సంగెం : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం మహిళలు ఇంటి వాకిట్లలో ముగ్గులను తీర్చిదిద్దారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నల్లబెల్లి : సంక్రాతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలో యువజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు సోమవారం కార్యక్రమాల అతిథులు విజేతలకు బహుమతులు అందించారు.

చెన్నారావుపేట : మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇంటిముందర రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. గంగిరెద్దులకు పూజలు నిర్వహించారు.

గిర్నిబావిలో మండల స్థాయి ముగ్గుల పోటీలు

దుగ్గొండి : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని గిర్నిబావిలో వర్తక, వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు విప్రో కంపెనీ వారు సమకూర్చిన బహుమతులను వ్యాపార వేత్తలు శింగిరికొండ మొగిలయ్య, రమేష్, రాజేష్, అనుములు రాజేష్ అందించారు.

యువత క్రీడల్లో రాణించాలి



నెక్కొండ : యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సర్పంచ్ మహ్మద్ ఫకీర్ మియా అన్నారు. మండలంలోని తోపనపల్లిలో సంక్రాంతిని పురస్కరించుకొని మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం క్రీడల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఈ పోటీల్లో అలంకానిపేట (ప్రథమ), తోపనపల్లి (ద్వితీయ), పత్తిపాక (తృతీయ) బహుమతులు గెలుచుకుందని క్రీడల నిర్వాహకులు తెలిపారు. బహుమతుల దాతలు వేముల గిరి, బండారి హరికృష్ణ, మాజీ సర్పంచ్ కొత్తపెల్లి రత్నం, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.